బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లాకు చెందిన ఎంపీ సురేశ్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

మహిళా టైలర్లకు ముగిసిన శిక్షణ

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్డీవో సాయాగౌడ్

కంఠేశ్వర్, మార్చి 7 : కలెక్టరేట్‌లో మహిళా టైలర్లకు రెండు రోజులుగా కొనసాగుతున్న శిక్షణ శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి డీఆర్డీవో సాయాగౌడ్ హాజరై మాట్లాడారు. రానున్న విద్యా సంవత్సరానికి స్కూల్ యూనిఫాం కుట్టే ఆర్డర్లను మహిళా సంఘాల సభ్యులకు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, డీపీఎం సాయిలు, సంధ్యారాణి, ఏపీఎం రాజేందర్, రిసోర్స్‌పర్సన్లు మాధవి, పద్మ, సుజాత, మంజుల, అన్ని మండలాల మహిళా టైలర్లు పాల్గొన్నారు

పోలీసు బెదిరిస్తున్నాడని అదనపు కలెక్టర్‌కు వినతి

కంఠేశ్వర్, మార్చి 7 : కంఠేశ్వర్‌లోని మాల సంఘానికి చెందిన స్థలాన్ని పక్కన ఉండే పోలీస్‌శాఖలో పనిచేసే ఓ వ్యక్తి ఆక్రమించేందుకు యత్నిస్తూ తమపై బెదిరింపులకు గురి చేస్తున్నాడని జిల్లా మాలమహానాడు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు శుక్రవారం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. డాక్యుమెంట్లు చూపాలని తాము అడిగితే, జైలుకు పంపిస్తానని.. తాను పోలీస్ డిపార్ట్‌మెంట్ అని బెదిరిస్తున్నాడని పేర్కొన్నారు. గతంలో ఈ విషయమై త్రీ టౌన్‌లో కూడా ఫిర్యాదు చేశామని, తమకు న్యాయం చేయాలని కోరారు.

విద్యార్థులకు లెర్నింగ్ మెటీరియల్ అందజేత

ఖలీల్‌వాడి, మార్చి 7 : జిల్లాకేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ మానసిక దివ్యాంగుల పాఠశాల విద్యార్థులకు కోరమండల్ కంపెనీ లిమిటెడ్, ఇక్కా ఫౌండేషన్ ప్రతినిధులు లక్ష రూపాయల విలువ చేసే టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను శుక్రవారం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోనల్‌హెడ్ మురళీకృష్ణ హాజరయ్యారు. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహితురాలికి నిత్యావసర సరుకుల అందజేత

చందూర్, మార్చి 7 : మండల కేంద్రానికి చెందిన తోటివిద్యార్థినికి చందూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000-2001 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను శుక్రవారం అందజేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో వీటిని అందజేసినట్లు తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కోటగిరిలో మహిళలను సన్మానిస్తున్న ఐసీడీఎస్ పీడీ రసూల్ బీ

బోధన్‌లో మహిళా ఉద్యోగులతో న్యాయవాదులు, న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాలను సన్మానిస్తున్న న్యాయవాదులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, మార్చి 7 : జిల్లావ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు.

పోతంగల్‌లో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణ మంజూరు పత్రాలను బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ అందజేశారు. పోతంగల్‌లోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో పీఆర్టీయూ ఆధ్వర్యంలో మండలంలోని 36 మంది ఉపాధ్యాయినులను సన్మానించారు. నగర శివారులోని అర్సపల్లిలో రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి హాజరై చట్టాలపై అవగాహన కల్పించారు. వినాయక్‌నగర్‌లోని జేసీఐ ఇందూరు క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశామన్నారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా పీవోడబ్ల్యూ జిల్లా ప్రధానకార్యదర్శి భారతి హాజరై మాట్లాడారు. జిల్లా పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ జగన్నాథాచారి ఆ శాఖలోని ఉద్యోగినుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఉద్యోగినులకు పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలలో ప్రిన్సిపాల్ నర్సయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు హ్యాపీ ఉమెన్స్ డే ఆకృతిలో కూర్చొని ఆకట్టుకున్నారు. కోటగిరి హైస్కూల్ ఆవరణలో కిడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఐసీడీఎస్ జిల్లా పీడీ రసూల్‌బీ హాజరై, పలు రంగాల్లో రాణిస్తున్న మహిళలను సన్మానించారు. బోధన్ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని న్యాయస్థానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. పలువురు మహిళా న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసులను సన్మానించారు. బోధన్ మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.రవికుమార్ మాట్లాడారు. సీనియర్ సివిల్ జడ్జి దేవన్ అజయ్‌కుమార్, అదనపు ప్రథమశ్రేణి న్యాయమూర్తి శేషతల్పశాయి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ఆర్ కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు. మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మహిళా అధ్యాపకులు, ఉద్యోగులు కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ పెద్దన్న, వైస్ ప్రిన్సిపాల్ భూపతి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు సన్మానించారు.

అర్సపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి

ఉద్యోగినులకు బహుమతులు అందజేస్తున్న జిల్లా పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకుడు జగన్నాథాచారి

పోతంగల్‌లో ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న పీఆర్టీయూ నాయకులు

మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో..

ఏర్గట్లలో మహిళలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

వినాయక్‌నగర్, మార్చి 7 : మహిళలు ఉన్నత చదువులు చదివి, అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించగా.. ఆమె హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం న్యాయవాదులు జిల్లా ప్రధాన న్యాయమూర్తిని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి కనకదుర్గ, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఆశాలత, రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్, డీఎల్ఎస్ఏ సెక్రటరీ పద్మావతి, న్యాయమూర్తులు కుష్బూ ఉపాధ్యాయ, చైతన్య, బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

ఖలీల్‌వాడి, మార్చి 7 : ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ఇంగ్లిష్ పరీక్ష నిర్వహించారు. పరీక్షకు మొత్తం 18,649 మంది విద్యార్థులకు 17,997 మంది (96.5 శాతం) హాజరయ్యారని, 652 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ వెల్లడించారు. జిల్లాలో మొత్తం 57 పరీక్షా కేంద్రాలకు 49 కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.

డీఆర్డీవోను కలిసిన జేఎంకేపీఎం డైరెక్టర్లు

కంఠేశ్వర్, మార్చి 7 : జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో డీఆర్డీవో సాయాగౌడ్‌ను జక్రాన్‌పల్లి మండలంలోని మనోహరాబాద్ గ్రామానికి చెందిన జేఎంకేపీఎం రైతు ఉత్పత్తిదారుల సంఘానికి చెందిన డైరెక్టర్లు పాటుకూరి తిరుపతిరెడ్డి, పుప్పాల నగేశ్ శుక్రవారం కలిసి తమ పసుపు పరిశ్రమపై వివరించారు. ఐకేపీ ద్వారా మహిళా సంఘాలకు తమ పరిశ్రమ ద్వారా పసుపు ఆధారిత వస్తువుల ఉపాధి కల్పన , మార్కెటింగ్ తదితర ఉపాధి కల్పన అవకాశాలు ఉన్నాయని వివరించారు. మహిళలను పరిశ్రమ సందర్శనకు తీసుకొస్తానని డీఆర్డీవో వారికి తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

ధర్పల్లి, మార్చి 7 : మండలంలోని నీతాయిపేట్‌లో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద సొంత స్థలాలున్న లబ్ధిదారులకు ఇండ్లు నిర్మించుకునేందుకు అధికారులు శుక్రవారం ముగ్గు పోసి మార్కవుట్ ఇచ్చి భూమిపూజ చేశారు. నీతాయిపేట్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు ఎంపీడీవో బాలకృష్ణ తెలిపారు. మొత్తం 113 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరయ్యాయని వెల్లడించారు. అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పాఠశాలల తనిఖీ

ధర్పల్లి, మార్చి 7 : మండలంలోని గోవింద్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ మాలతి శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి, కేంద్రంలోని వసతులను పరిశీలించారు.

పేకాటస్థావరంపై దాడి

సిరికొండ, మార్చి 7 : మండలంలోని మైలారం గ్రామశివారులో పేకాటస్థావరంపై ఎస్సై రామ్ సిబ్బందితో కలిసి శుక్రవారం దాడి చేశారు. నలుగురు జూదరులను అదుపులోకి తీసుకొని, వారి నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, రూ.5,300 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎత్తొండలో స్కూల్ డే

కోటగిరి, మార్చి 7 : మండలంలోని ఎత్తొండ జడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ డేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసరావు, హెడ్‌మాస్టర్ అలివేలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆశవర్కర్‌పై లైంగికదాడికి పాల్పడిన దుండగుడిని కఠినంగా శిక్షించాలి

రుద్రూర్, మార్చి 7 : జగిత్యాల జిల్లాలో ఆశవర్కర్‌పై లైంగికదాడికి పాల్పడిన దుండగుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని రుద్రూర్ పీహెచ్‌సీ ఆశ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు భూలక్ష్మి, వాణి డిమాండ్ చేశారు. రుద్రూర్‌లో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో ఆశ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌ల అందజేత

చందూర్, మార్చి 7 : మండలకేంద్రంలో దివ్యాంగులకు బోధన్ ఆర్టీసీ విలేజ్ బస్ ఆఫీసర్ మధు శుక్రవారం బస్‌పాస్‌లను అందజేశారు. దివ్యాంగుల ఇంటి వద్దకే వెళ్లి పాస్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు షీ టీమ్‌పై అవగాహన

సారంగాపూర్, మార్చి 7 : మండలంలోని మల్లారం జడ్పీహెచ్ఎస్‌లో షీటీమ్ పనితీరుపై సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ స్రవంతి బృందంతో కలిసి శుక్రవారం అవగాహన కల్పించారు. సమాజంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆపద సమయాల్లో షీ టీమ్ హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో షీ టీం మెంబర్లు హారతి, శ్రీకాంత్, ఉపాధ్యాయులు ఫాతీమా మేరీ, గంట్యాల ప్రసాద్, శ్రీనివాస్, రాజేందర్, బేగ్, అనిత, శాంసన్, అరుంధతి పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

సిరికొండ, మార్చి 7 : రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి సభను ఈనెల 9న ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు పిట్ల రామకృష్ణ తెలిపారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో వర్ధంతి సభ పోస్టర్లను శుక్రవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సభను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

కమర్‌పల్లి శాఖ (08231)
మెయిన్ రోడ్, కమర్‌పల్లి, నిజామాబాద్-503308.

Ref No : RON/CRLD/100/2024-25 తేది: 20/01/2025

అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2)/8(6)

దిగువ వారికి: రుణగ్రహీతలు: 1) శ్రీ మహ్మద్ అమీర్ తండ్రి శ్రీ మహ్మద్ భాసీమ్, ఇం.నెం.3-44, ఉప్లూర్ గ్రామం, కమర్‌పల్లి మండలం, నిజామాబాద్-503308, **హామీదారులు: 2. శ్రీ సోమ సాయన్న తండ్రి నడిపి బోజన్న,** ఇం.నెం.8-46, ఉప్లూర్ గ్రామం, కమర్‌పల్లి మండలం, నిజామాబాద్-503308, **3. శ్రీ బద్దం తిరుపతి రెడ్డి తండ్రి పెద్ద గంగారాం,** ఇం.నెం.5-34, ఉప్లూర్ గ్రామం, కమర్‌పల్లి మండలం, నిజామాబాద్-503308.

సర్/మేడమ్,

విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు బకాయిపడిన మొత్తము రాబట్టుకొనుటకు శ్రీ మహ్మద్ అమీర్ తండ్రి శ్రీ మహ్మద్ భాసీమ్‌కు చెందిన ఆస్తి యొక్క విక్రయం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కమర్‌పల్లి-503308, సెక్యూరిటీ క్రెడిటార్ ఇందులో నిర్దిష్టపరచిన సమయంలోగా బకాయిలు చెల్లించలేనందిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద 05-06-2023 (27.06.2023న పత్రిక ప్రకటన ఇవ్వబడినది) తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నిర్దిష్ట కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి **22-11-2023న** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6/ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు మీరు బకాయి మొత్తం చెల్లించలేదు. అందువల్ల ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తి విక్రయించుట తప్పనిసరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో సహా ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీలోగా బ్యాంక్ ద్వారా భరించబడిన తదనంతర వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా బ్యాంక్‌కు బకాయి మొత్తం మీరు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం కొరకు ఏ విధమైన తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8)లో తెలిపిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

ఆస్తి షెడ్యూల్

ఉప్లూర్ గ్రామం, కమర్‌పల్లి మండలం, నిజామాబాద్ జిల్లా వద్ద గల ఆర్‌సిసి రూఫ్ మరియు సి.టి రూఫ్ జి.ఫ్ హౌస్ నెం.3-44 యావత్తు, మొత్తం విస్తీర్ణం 124.55 చ.గజాలు లేదా 101.14 చ.మీటర్లు, బిల్టప్ ఏరియా ఆర్‌సిసి రూఫ్ 396 చ.అ. మరియు సి.టి.రూఫ్ 315 చ.అ. సరిహద్దులు: తూర్పు: జి.పి.రోడ్, పడమర: మహ్మద్ షాజహాన్ ఇల్లు, ఉత్తరం: మహ్మద్ ఇల్లు, దక్షిణం: సందు.

పైన తెలిపిన ఆస్తి **శ్రీ మహ్మద్ అమీర్ తండ్రి శ్రీ మహ్మద్ భాసీమ్‌కు చెందినది.** ఇది ఫ్రీహోల్డ్ ప్రాపర్టి.

ప్రదేశం: కమర్‌పల్లి, ప్రచురణ తేదీ: 08-03-2025
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

నామ్‌దేవ్‌వాడ శాఖ (32770)
6-13-209 (గ్రౌండ్ ఫ్లోర్), శివాజీ చౌక్ రోడ్, నామ్‌దేవ్‌వాడ, శ్రద్ధానంద్ గంజ్ సమీపాన, నిజామాబాద్, తెలంగాణ-503 001.

REF NO: 78390/CRLD/129/2024-25 తేది: 17/02/2025

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ వారికి:

రుణగ్రహీత: 1 (A) శ్రీ సింగువార్ శ్రీనివాస్ తండ్రి శ్రీ సింగువార్ నాందేవ్, a) ఇం.నెం.2-11-90, బొబ్బిలివీది, గోల్ హనుమాన్ రోడ్, నిజామాబాద్, తెలంగాణ-503001, **b)** ఇం.నెం.3-10-216/1, చంద్ర నగర్, వర్ని రోడ్, పద్మశాలి హై స్కూల్ ఎదురుగా, నిజామాబాద్, తెలంగాణ-503001, **1(B) శ్రీ సింగువార్ భాగ్య లక్ష్మి భర్త శ్రీ శ్రీనివాస్, a)** ఇం.నెం.2-11-90, బొబ్బిలివీది, గోల్ హనుమాన్ రోడ్, నిజామాబాద్, తెలంగాణ-503001, **b)** ఇం.నెం.3-10-216/1, చంద్ర నగర్, వర్ని రోడ్, పద్మశాలి హై స్కూల్ ఎదురుగా, నిజామాబాద్, తెలంగాణ-503001, **హామీదారు: 2. శ్రీ బోబికె నర్సయ్య తండ్రి శ్రీ ఎర్రన్న,** ఇం.నెం.2-103, కంకాపూర్ గ్రామం, నిర్మల్ జిల్లా, తెలంగాణ-504310.

సర్/ మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

ఇందులో చిరునామాదారు నం.**1 (A) & 1(B)** అయిన మీరు మా నామ్‌దేవ్‌వాడ శాఖ (32770) నుండి దిగువ తెలిపిన రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు మరియు బకాయి/ వాయిదా/ వడ్డీ చెల్లింపులో విఫలమైనందున మరియు ఖాతాల నిర్వహణ సంతృప్తికరంగా లేనందున ఇన్‌కం రికగ్నిషన్ మరియు ప్రూడెన్షియల్ అకౌంటింగ్ నియమాలకు అనుగుణంగా RBI మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతా **23.01.2025** నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. మీ ఖాతాలలో బకాయి 31.01.2025 నాటికి **రూ.21,33,512.68/- (ఇరవై ఒక్క లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల పన్నెండు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)**

పైన తెలిపిన ఖాతాలో నెం.**1 (A) & 1(B)** అయిన మీ నుండి బ్యాంక్‌కు గల బకాయి మొత్తం వివరాల దిగువ ఇవ్వబడినవి.

ఖాతా నెం. మరియు వసతి (TLU15-యూనియన్ హోమ్	NPA తేదీ నాటికి 31.01.2025 నాటికి బకాయి మొత్తం (రూ.)	వర్తించని అపరాధ వడ్డీ 31.01.2025 వరకు (రూ.)	అపరాధ వడ్డీ (సింపుల్) (రూ.)	బ్యాంక్‌వే భరించబడిన వ్యయం/ ఛార్జీలు (రూ.)	NPA అనగా 23.01.2025 తేది నాటికి స్వీకరించిన క్రెడిట్స్ (రూ.)	31.01.2025 నాటికి మొత్తం బకాయిలు (రూ.)
327706650097152	21,18,079.07	15,433.61	0.00	0.00	50,000.00	21,33,512.68

మొత్తం బకాయి: రూ.21,33,512.68/- (ఇరవై ఒక్క లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల పన్నెండు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)

శ్రీ సింగువార్ శ్రీనివాస్ తండ్రి శ్రీ సింగువార్ నాందేవ్ మరియు **శ్రీ సింగువార్ భాగ్య లక్ష్మి భర్త శ్రీ సింగువార్ శ్రీనివాస్** నుండి బ్యాంక్‌కు బకాయి అయిన నగదు లేదా నగదు బకాయి తిరిగి చెల్లింపు సెక్యూర్డ్ చేయుటకు 15.12.2017న బ్యాంకు పేరున డాక్యుమెంట్లు ఎగ్జిక్యూట్ చేసారు మరియు దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా విధానం ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించబడినది.

రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్ మున్సిపల్ పరిధిలో, నిజామాబాద్, ఓల్డ్ నాగారం, ఆనంద్‌నగర్ వద్ద గల 100.00 చ.గజాలు లేదా 83.61 చ.మీటర్లు విస్తీర్ణం, బ్లాక్ నెం.10, వార్డ్ నెం.10లో ప్లాట్ నెం.54 పార్ట్‌లో నిర్మించబడిన, MPL నెం.10-14-1460/1 కలిగిన ఖాళీ ప్రదేశంతో ప్రస్తుతమున్న ఆర్‌సిసి రూఫ్ నివాస ఇంటితో భూమి యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: 18'-00'' వెడల్పు రోడ్, దక్షిణం: పొరుగువారి ప్లాట్, తూర్పు: పొరుగువారి ప్లాట్, పడమర: ప్లాట్ నెం.53 మరియు 54 పార్ట్. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.9384/2011, తేది: 23.11.2011లో మరింత విపులముగా వివరించబడినది)

పై ఆస్తి **శ్రీ సింగువార్ శ్రీనివాస్ తండ్రి శ్రీ సింగువార్ నాందేవ్** మరియు **శ్రీ సింగువార్ భాగ్య లక్ష్మి భర్త శ్రీ సింగువార్ శ్రీనివాస్** లకు చెందినది, మరియు ఇది ఫ్రీహోల్డ్ ప్రాపర్టి.

ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీ పూర్తి రుణ బకాయిలను చెల్లించాల్సిందిగా మరియు మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన రుణ డాక్యుమెంట్ల నియమ నిబంధనల ప్రకారం కాంట్రాక్చువల్ రేట్ వంతున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో పాటుగా 31.01.2025 నాటికి **రూ.21,33,512.68/- (ఇరవై ఒక్క లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల పన్నెండు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)**ల మొత్తాన్ని చెల్లించాల్సిందిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం మిమ్మల్ని కోరడం జరిగింది. విఫలమైనచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కుల్ని ఉపయోగించడం ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీల అమలుకు మేము కట్టుబడి ఉన్నాము.

చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత బ్యాంక్ యొక్క అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను విక్రయించుట లేదా వాటితో లావాదేవీ నిర్వహించుట నుండి మీరు నిరోధించబడుతున్నారు. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8) నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.

ప్రచురణ తేదీ: 08.03.2025 ప్రదేశం: నిజామాబాద్
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

నామ్‌దేవ్‌వాడ శాఖ (32770)
6-13-209 (గ్రౌండ్ ఫ్లోర్), శివాజీ చౌక్ రోడ్, నామ్‌దేవ్‌వాడ, శ్రద్ధానంద్ గంజ్ సమీపాన, నిజామాబాద్, తెలంగాణ-503 001.

Ref No : 78390/CRLD/128/2024-25 తేది: 04/02/2025

అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2)/8(6)

దిగువ వారికి: రుణగ్రహీతలు/హామీదారులు/ కో-అప్లిగెంట్స్: 1) మెసర్స్ రుక్మిణి హైపర్ మార్కెట్, డి.నెం. 5-6-501/2 మరియు కొత్త నెం. 5-6-5/ఎ, 5-6-5 మరియు 5-6-5/బి, ద్వారకానగర్, పోచమ్మగల్లి, నిజామాబాద్. **2) శ్రీమతి గట్టడి సంగీత, W/o. గట్టడి వితోబ,** ఇం.నెం. 3-3-325, గాయత్రీ నగర్, గాయత్రి గుడి సమీపాన, నిజామాబాద్